

ఈ స్టరన్ రైల్వే.

1952 అక్టోబరు 1 వ తేదినుండి రైళ్ల రాక పోకలలో మార్పులు

* మెయిలు, ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లకు వేగము హెచ్చింపబడినది
* అధనముగా ప్యాసింజరు, సబర్బన్ రైలు బండ్లు ప్రవేశపెట్టబడినవి
* ప్యాసింజరు, సబర్బన్ రైలుబండ్లు పొడిగింపబడినవి
* తుఫాన్ ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లు అగ్రా, మధుర మీదుగా మరలింపబడినవి

1952 అక్టోబరు తే 1 వ తేదీ నుండి రైళ్ల రాక పోకలలో అనేక మార్పులు సంభవించినవి ముఖ్యమైన కొన్ని మార్పులు ఇక్కడ ప్రకటింపబడినవి

మెయిల్ నెం & వివరము	స్టేషన్	పోక	స్టేషన్	రాక
1 అప్ ఢిల్లీ మెయిలు	హౌరా	20-25	మొఘల్ సరాయి	7-35
8 అప్ బొంబాయి మెయిలు అలహాబాదు మార్గముగా	డిటో	21-10	డిటో	8-32
5 అప్ పంజాబు మెయిలు	డిటో	19 50	డిటో	6-27
7 అప్ తుఫాన్ ఎక్స్‌ప్రెస్ (ఎ)	డిటో	12-30	డిటో	0-31
9 అప్ డోన్ ఎక్స్‌ప్రెస్	డిటో	20 45	డిటో	10 00
3 డౌన్ ఢిల్లీ మెయిలు	మొఘల్ సరాయి	22-28	హౌరా	9-56
4 డౌన్ బొంబాయి మెయిల్ అలహాబాదు మార్గముగా	డిటో	1-18	డిటో	12 50
6 డౌన్ పంజాబు మెయిల్	డిటో	20 31	డిటో	10-20
8 డౌన్ తుఫాన్ ఎక్స్‌ప్రెస్ (ఎ)	డిటో	2 26	డిటో	15-20
10 డౌన్ డోన్ ఎక్స్‌ప్రెస్	డిటో	16-50	డిటో	6 20
2 అప్ బొంబాయి మెయిల్ నాగపూరు మార్గముగా	హౌరా	19 35	నాగపూరు	16-10
4 అప్ ముద్రాసు మెయిల్	డిటో	16 40	వాల్తేరు	10-15
8 అప్ పూరీ ఎక్స్‌ప్రెస్	డిటో	20-50	పూరీ	7 55
10 అప్ జనతా ఎక్స్‌ప్రెస్	డిటో	22-00	వాల్తేరు	18-25
84 అప్ రాంచి ఎక్స్‌ప్రెస్ మురీ మార్గముగా	డిటో	21-00	బర్కాకానా	7-35
1 డౌన్ బొంబాయి మెయిల్ నాగపూరు మార్గముగా	నాగపూరు	9-55	హౌరా	7-40
8 డౌన్ ముద్రాసు మెయిల్	వాల్తేరు	15-10	డిటో	10-45
7 డౌన్ పూరీ ఎక్స్‌ప్రెస్	పూరీ	19-00	డిటో	6-40
9 డౌన్ జనతా ఎక్స్‌ప్రెస్	వాల్తేరు	6-20	డిటో	4-45
83 డౌన్ రాంచి ఎక్స్‌ప్రెస్ మురీ మార్గముగా	బర్కాకానా	18 15	డిటో	5 40

(ఎ) నెం 7 అప్ & 8 డౌన్ తుఫాన్ ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లు అగ్రా కంటోన్మెంటు & మధుర మార్గముగా నడుచునట్లు మరలింపబడును

అధికముగా బండ్లు ప్రవేశపెట్టబడినవి

(ఎ) బండెల్, కాట్వా మధ్య యిటు అటు ఒక ప్యాసింజరు రైలు బండి
(బి) సీల్దా, సైదాబాదు మధ్య యిటు అటు ఒక సబర్బన్ రైలు బండి
(సి) నెం 40 అప్ మువడా లోకల్ రైలు బండి కనివారములలో కూడా ప్రయాణము చేయును
(డి) సీల్దా, బాన్పూరుమధ్య నడచు నెం 253 అప్ & 254 డౌన్ రైలుబండ్లు రెండును హల్దిబారి వరకున్నూ హల్దిబారి నుండియు ప్రయాణము చేయును

ప్యాసింజరు రైలు బండ్లు పొడిగింపబడినవి

(ఎ) రణఘాట్ - బర్హంపూరు కోర్టు ప్యాసింజరు నెం 25 అప్ & 26 డౌన్ రైలు బండ్లు క్రిష్ణపూరువరకు, క్రిష్ణపూరునుండి ప్రయాణము చేయును
(బి) సైదాబాదు లోకల్ రైలు బండ్లు నెం 108 అప్, 104 డౌన్ కంచరపారా వరకునూ, కంచరపారా నుండియు ప్రయాణము చేయును
(సి) అజాసోల్ - బనారస్ కంటోన్మెంటు ప్యాసింజరు నెం 78 అప్, 74 డౌన్ రైలు బండ్లు పాజహాట్‌పూరు వరకున్నూ, పాజహాట్‌పూరు నుండియు ప్రయాణము చేయును

తీసివేయబడిన రైలు బండ్లు

(ఎ) సీల్దా, బాన్పూరు మధ్య నడుచు నెం 1 అప్, 2 డౌన్ ఉత్తర బెంగాల్ మెయిల్ బండ్లు
(బి) సీల్దా బాన్పూరు మధ్య ప్రయాణము చేయు నెం 5 అప్, 4 డౌన్ సాల్‌మనిర్హాట్ మెయిల్ బండ్లు
(సి) రాణాఘాట్ - బాన్పూరు మధ్య ప్రయాణము చేయు నెం 27 అప్, 28 డౌన్ రాణాఘాట్-గోలండో ప్యాసింజరు బండ్లు
(డి) జసిడి - జాజా మధ్య ప్రయాణము చేయు నెం 7 కెబి అప్, 14 కెబి డౌన్ వైద్యనాథం-జాజా మిక్స్‌డ్ రైలు బండ్లు
(ఇ) రాణాఘాట్, శాంతిపూరుల మధ్య ప్రయాణము చేయు నెం 71 అప్, 72 డౌన్ శాంతిపూరు లోకల్ రైలు బండ్లు

మొదటి తరగతి, ఇంటర్ తరగతి రద్దుచేయబడినవి

1952 అక్టోబరు 1 వ తేదినుండి ప్రాముఖ్యములేని కొన్ని మెయిల్ & ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లలోను బ్రాంచి లైను రైలు బండ్లలోను మొదటి తరగతి వసతి రద్దు చేయబడును చిన్న బ్రాంచి లైనులమీది రైలు బండ్లలో మొదటి తరగతి, ఇంటర్ తరగతి రెండును రద్దు చేయబడును ఆ యా రైళ్లలో లభ్యమగు తరగతుల వివరములు కొత్త టైమ్‌టేబిల్‌లో వివరింపబడియున్నవి

రైళ్ల రాక పోకలలోని యీ క్రొత్త వేళలను ఆ యా రైలు బండ్లు 30—9—52 లేక 1—10—52 తేదీనుండి గాని వీలున్నంత త్వరలో గాని అనుసరించును

టైమ్‌టేబిల్సు త్వరలోనే స్టేషనులవద్ద, అనుమతిపొందిన బుక్కుస్టాల్సు వద్ద విక్రయింపబడును

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు



కథానిక

ఓడిపోయిన సూరి

శ్రీ బి. వి. ప్రసాదరావు

క్రక్కు విప్పి చూసేసరికి అంతా అయోమయంగా వుంది ఎగుడుగా వున్న తడక పడిపోయింది తోరమని గాలి నించున్న తెనిని వెనక్కు పెట్టేసింది పైన వల్లెవాటుగా కప్పుకున్న దుప్పటి ఎగిరి పక్క గుమ్మం ద్వారా అనంత వాయువుపథంలోకి ఎగిరి పోయింది రెండడుగులు ముందరికి వేసి గుమ్మం లోంచి బయటకు చూసాడు "ఒఫ్ ఒఫ్" మని వర్షపు చినుకులు గ్రీకెట్ బంతుల్లా వచ్చి మొగాన్ని చిందరవందర చేసాయి కొన్ని చెదిరి కంటికొలకుల్లో తుణమాత్రం విశ్రమించి క్రింద కి దిగజారాయి కట్లు సులు పుకొని మళ్లీ చూసాడు దీర్ఘంగా చిక్కాల్లా వెలుగుతున్న మ్యునిసిపల్ గుడ్డి దీపాలు మసక చీకటిలో అంత్యకాలపు వేడి నిట్టూర్పులు విడుస్తున్నాయి

కొంచెం తెల్లవారింది బాగా పెద్దవులు వణకు తున్నాయి కట్లు కొరుకుతున్నాయి వేడివేడి పొగచుట్ట అందుకుందామని గూటిలోకి మారింది వణకుతున్న చెయ్యి అవును వెచ్చగా తగిలింది చేతికి అయ్యో మెత్తగా వుందిమిటి, చెయ్యి గబుక్కున పాక్ తిరిగిన దానిలా వెనక్కి వచ్చేసింది

మెదడుకి అర్థం కాలేదు కళ్లని ప్రశ్నించింది ఏమిటో చూడమని! లోతుకిపోయిన కట్లు గూటి నంతా పితికాయి

సూరి! భగవంతుడా! రక్షించావ్ ఎంత గండం తప్పిందో! మంద్రిగబ్బంక లేలు! కొంచెమెత్తి కూర్చుంది! ఎంతలో ఎంత తప్పిపోయింది! ఇంతకీ ఈవళ లేచిన అదృష్టం! ఈ రోజు చాలామంచిది అబ్బ! గుండె ఇంకా కొట్టుకోడం మానలేదు!

కోటు తప్పిన కోపంతో బిక్షం గ్రక్కుతూ చూరుపైకగ బ్రాకింది తేలు

ఈ వింత అనుభూతి ఏమిటో అలోచిస్తున్నాడు సూరి ఒక్క తుణం కనక చెయ్యి స్పర్శజ్ఞానం తప్పి అలా వుండిపోతే! ఏమయ్యేవో మానవశరీరంలోని ప్రతి అణువుకీ ఎంత చైతన్యం! ఎంత క్రియాపరత్వం! ఏ తుణానికి ఏ జాగ్రత్త వహించాలో!

ఇలా అలోచిస్తున్న సూరికి ఏదో గొప్పభావం పుట్టు కొచ్చింది, కట్లు ఆనందంతో వర్షపు చినుకులకేసి చూసాయి తల ఆకాశంవైపు ఒక సారి పరికించింది నీరసంగా ఉన్న వరాల్లో ఉడుకు రక్తం ప్రవహించి నూత్న చైతన్యాన్నిచ్చింది

పంచని పైకగట్టాడు బర్లంతా ఒకసారి విరుచుకొని బద్ధకం తీర్చుకున్నాడు బాగా తెల్లవారింది గోడపై అంజనేయులవారు స్పష్టంగా ప్రత్యక్షమయారు "స్వామీ! యీ రోజునైనా నన్ను కరుణించు" అని దీనంగా వేడుకుని మనసార ప్రార్థించి బయటకు వచ్చాడు

బయటనున్న రిక్షా యజమానిని చూడగానే బద్ధకంగా లేచి నీరసంగా గంట మ్రోగించింది ఇరుసులో దూరిన నట్టేని దులుపుకుంటూ కీర్రు కీర్రుమని నీళ్లు నములుతూ బయలుదేరింది స్వామి వెనకాలగాలి బలంగా నే వీస్తోంది రిక్షావెనక్కి పోదామనుకుంది కాని భద్లాకంలా పట్టుకున్నాడు స్వామి

సూరి నడుస్తున్నాడుగాని అతని మెదడులో తేలు సంఘటనే మళ్లీమళ్లీ జ్ఞాపకం వస్తోంది ఏతుణంలో తీసుకోవలసిన జాగ్రత్త ఆ తుణంలోనే తీసుకోవాలి ఆ తుణాన్ని ప్రమత్తుడవై విడిచిపెట్టావా ప్రపంచం నిన్ను వదిలిపెట్టదు ఆ తుణాన్ని ఆధారంగా తీసికొని నిన్ను సర్వనాశనం చేస్తుంది నీ వినాశవాసికి ఆ తుణమే ఆధారమవుతుంది

అవును మరి! వేసవికాలమంతా ఎండల్లో ఎంతని తిరిగాడు! కాళ్లు పాక్కు లెక్కని కడిగాడ్వులు పీచేవి నోరు ఎండిపోయేది అయినా అలా ముచ్చెమటలు పోసిన మొగంతో నే తిరిగేవాడు రైలు దగ్గర బస్సులు దగ్గర రేవులు దగ్గర గంటలకొలది నిరీక్షించేవాడు ఎవరైనా రిక్షాని పిలుస్తారేమోనని, కాని ఎవరూ పిలిచేవారు కారు

అంతా సిటీబస్సు ఎక్కుతామనే వారు అది చవక త్వరగా తీసుకుపోతుందట రిక్షా! డబ్బులు ఎక్కువ ఆలస్యం జాస్తి పైగా సిటీ బస్సు వచ్చిన తిన్నగా రిక్షా ఎక్కడం నాగరికతకి లోపమేమో!

అయినా సూరిని కరణించేవారు లేకపోలేదు సిటీబస్సు ఎక్కితే ఒక్క కుదుపులోనే పరలోకం చేరుకుంటామని భయపడే వృద్ధులూ హాస్పటలుకు పోయే అనారోగ్యులైన ధనికులూ సాయంకాలపు వేళ ఒంటరిగా సినిమాకువెళ్ళే యువతీ యువకులూ వీరు మాత్రం అప్పుడప్పుడు సూరిని కరుణిస్తూవుంటారు అవచ్చిన డబ్బులతో నే ఒకపూట గంజి కాచుకుని ఇంతవరకూ యీడ్చుకొచ్చాడు

అసలు సూరి జీవితం చాలా సుఖంగా శాంతిగానే గడిచిపోయేది సిటీ బస్సు రాకపూర్వం ఆ రోజుల్లో రోజుకి రెండూ, రెండున్నరచొప్పున దొరికేది ఎంత శ్రమపడినా కష్టమని పించేదికాదు తినూ తన చింకా స్వంతి గూటిలో సుఖంగా కాపురం చేసేవారు రంగురంగుల చీరలతో మెరిసిపోయే సీతాకోక చిలుక తన్ని ఆనందంలో ముంచెత్తేది తమ అనురాగానికి చిహ్నంగా ఒక మగ బిడ్డను కూడా కనింది వాడు గంతులేసి అల్లరి చేస్తుండేవాడు ఇంటిలో అప్పుడప్పుడు పరిపంహాలితాన్ని కూడా ప్రదర్శించేవాడు రిక్షాలో కూర్చుని తినిని చిల్ చిల్ చిల్ అని తోలేవాడు

రోజులు తుణాల్లా గడిచిపోయేవి అంతే

కాలచక్రం గిర్రున తిరిగి పోయింది కనపడని వేగంతో

శాస్త్ర విజ్ఞాన వికాస ఫలితంగా, ఆధునిక మానవనాగరికతా చిహ్నంగా సూరి ప్రశాంతమయ జీవితంలోని నిశ్శబ్దతని భగ్నంచేస్తూ ఆ వూళ్ళో అడుగు పెట్టింది సిటీ బస్సు ప్రజలెంతో ఆనందాన్ని పొందారు ప్రతివాడికీ అది ఎక్కడానని పరదా పుట్టింది ఆ రోజునే సూరి పుట్టెంటికి పంపించాడు కడుపుతోవున్న చిన్నదాన్ని పిల్లడిని వాళ్లని రైలు ఎక్కించి తిరిగి వచ్చేసరికల్లా జంక్షనులో కొత్తకొత్త రంగులతో ఆకర్షణీయంగా నిలబడింది సిటీ బస్సు

ప్రజలు దానిపైకి ఎగబ్రాకుతున్నారు ఖాళీ లేదని కండెక్టరు హామ్మంటున్నాడు కొంతమంది అలాగే నించున్నారు బ్రహ్మరథంలా కదిలిపోయింది బస్సు

అయితే సూరి గుండెల్లో మాత్రం రాయి పడింది బుర్ర గిర్రున తిరిగింది జీవితసమస్య మళ్ళీ ముందరికివచ్చింది భవిష్యత్తు ఊహించరాని పరిస్థితులని మీద పడేసింది ఏదో జీవితం సుఖంగా వెళ్ళి పోతుందనుకున్నాడుగాని యీ విధంగా అడ్డం తిరుగుతుందని ఎప్పుడూ అనుకోలేదు ఊహించలేదు కూడా

ఇప్పుడేం చెయ్యాలి! ముందు ఎలా గడవాలి ఈ ప్రశ్నలు మొదటిసారిగా అతన్ని కలవర పెట్టాయి

ఈ సిటీ బస్సుతో పోటీపడి జీవించటం కష్టమే! ఆదెక్కడ! తన రిక్షా ఎక్కడ దానిముందు తనెంతవాడు? మానవుడంటే ఎంత హీనుడు! ఎంత దిగజారి పోయాడు! మానవుల విజ్ఞానానికి ఫలితమైన యీ బస్సు ఎన్నో వేల జీవాలని ఇలా బ్రతుకు తెరువుల సమస్యలో పడిపి వేసింది! తనూ వలగుతున్నాడు ఇది వరకు వచ్చేరాబడిలో పగటైనా ఇప్పుడు రాబడంలేదు గంజి నీళ్లకి కరువు ఏర్పడింది

ఈ వృత్తిని వదిలేస్తే అదేదో చాలా బాధగా తోచిందతనికి నాలుగయిదేళ్ళనుంచి అలవాటు అయిన వృత్తి ఒక్కసారిగా ఎలాగ వదిలెయ్యడం? అయితే కడుపులో కాలుతున్న పుగు ఏం చేస్తాడు! ఇంకో పని చూసుకోక

ఏ పని చెయ్యాలి! తోచలేకపోతే . అమ్మో అక్కడికి కూడా యంత్రాలు వచ్చేస్తున్నాయట యంత్రం భూమి దున్నేస్తుందట పంటకోసేస్తుందట ఇంటికికూడా వేరవేస్తుందట! ఇదెక్కడి యంత్రం రాబాబూ! ప్రతిచోటా నన్ను వెక్కిరిస్తుంది! ఇంక జీవించడం ఎలా? పంట యా వత్తూ భూమి ఖా మందు పట్టుకుపోతాడు నష్టంమాత్రం భరించేది తినలా పనిపాటులుపోయి మలమల మాడే వేలాది మూగజీవాలది! ఇలాంటి యంత్రాలను సృష్టించడం ఎందుకు? తినలాటి నిర్భాగ్యులను బావుబ్రతుకు లమ్మ వేలాడగట్టట మెందుకు వీరు సమస్యలని సృష్టిస్తారేగాని పరిష్కారం లనిమాత్రం మాపలేదేమో! అది ఎవడికివాడే మామంకోవాలికాబోలు!

చివరికి యీ వృత్తిని వదిలిపెట్టకూడదనె నిశ్చయించుకున్నాడు కాలం ఎప్పటికైనా మారకపోతుందా! మంచి రోజులు రాకపోతే యా!అన్నఆశతో

మారడం కాలానికి స్వభావం ఆ స్వభావం ప్రభావమే జీవితాన్ని మార్చేస్తూ వుంటుంది వేసవికాలం గడిచి వర్షాకాలం ప్రారంభమయింది కారుమేఘాలు క్రమ్ముకున్నాయి పెనుగాలులు వీచాయి ఘోరమని వర్షం కురిపింది కాలువలు వెల్లువలయాయి

ఈ సారి సమస్య సిటీ బస్సులకి వచ్చింది అని గజగజలాడుతూ వర్షంలోనించోడమేకాని అందులో ఎక్కేవారు ఎవరూలేరు బస్సులు ఖాళీగా పోతున్నాయి వర్షం లేనపుడయితే వేలకొలది స్టాండులవద్ద క్యూలో నిలబడేవారు ఇపుడంతటి ఘోరవర్షంలో ఎవరు నిలబడతారు ఒకరిద్దరు మొండి ఘటాలుతప్ప!

అందుకనే సూరికి మళ్ళీ మంచి రోజులు వచ్చినట్లుగా కన్పించాయి వాల్గు సిలబట్టి బక్కచిక్కిన ఒంటిలో నూతనచైతన్యం వచ్చింది కట్లు కొంతులను నింపాయి కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చాయి

కుంభవృష్టిగా కురిసేవర్షం అతని కెంతో హాయినిగొల్పింది పర్వతాలని మొత్తినట్లుగా జల్లులు, పడగళ్ళు అతని తలపై వీపుపై మొగంపై కొట్టి వెనక్కు తిరిగిపోతున్నాయి చలిగాలి ఎంత కుంచించినా శరీరం సాగుతూనే వుంది

ఆ రోజున సూరియొక్క 'సేవను' అంగీకరించక తప్పిందికాదు ప్రజలకి వర్షపుహోరులో "ఏయ్ రిక్షా ఎయ్ రిక్షా!" అనే అభ్యాయమైన పిలుపులు ప్రతి వీధిలో, సందులో వినబడ్డాయి ఆనాడు రిక్షాకు ఖాళీయేలేదు సూరి భోజనానికికూడా వెళ్ళలేదు ఎక్కడా ఊపిరి తిరగనంతపని వచ్చిపడింది ఆ కొళ్ళకి కొత్త ఎక్కడం వచ్చిందో! లేదూ అది పరుగు! అది ఉత్సాహం!

ఒకటిరెండు గంటలయింది సూరి టీ స్టాల్ దగ్గర ఆప్యాయంగా వేడి వేడి టీ తప్పరిస్తున్నాడు ఇంతలో "ఏయ్ రిక్షా" అనే పిలుపు వినవచ్చింది ఒక మేడ పైభాగాన్నుంచి "ఆ! వస్తున్నాబాబు!" అంటూ పరుగు పరుగు తాగిన టీని అక్కడే వదిలిపెట్టి పరుగెత్తాడు

ఆ ఆసామి కొంచెం చదువుకున్న పెద్దమనిషిలాగ కనిపించాడు అందుచే సూరి వేరం చెప్పలేదు "ఏమో మీ దయ ఇవ్వండి" అన్నాడు అలాగాదు స్టేషనుకెంతో చెప్పుమన్నాడు "పాతలా ఇప్పించండి" అన్నాడు వినయంగా

అబ్బో! పాతరూపాయే! అంటూ ఇంక తప్పదన్నట్లు ఆయన రిక్షాఎక్కాడు

కాని పాతరూ యిచ్చినందుకు ఆయన కడు బాధగా వుంది ఎవరిబాధ వారిది! ఈ పాడు వర్షం రాకుండా వుంటే చక్కగా సిటీ బస్సులో పోయేవాడు దానికి ఖర్చు మూడు అణాలే! ఈ రోజులలో ఒక్క అణా మాత్రం ఉత్తినే ఎవరిస్తారు? ఇదివరకల్లా పేపరే కడ్డామని తిరిగిన వీళ్లు యీ రోజున పావలా అడుగుతారు ధీమాగా

కొంచెం కొంచెంగా యీ మాటలు సూరి చెవిని పడ్డాయి "అవునుబాబూ! వర్షం కాకపోతే మీరు చేసేకిమాత్రం ఎక్కడ తా రాకి ఛీ ఛీ ఛా! ఇస్తు వస్తుంటే నువ్వేమిటని చీదరించుకుంటారు ఇంక మా పొట్టలు గడవడమెలా? ఏదో యీ తుణంలోనైనా సంపాదించక పోతే ఇంకెప్పుడు సంపిస్తాం" అన్నాడు సూరి సమర్థిస్తూ

"అలాగని నీకు అణా ఎక్కువిచ్చుకుంటాంకా? దాచుపెట్టిన సొమ్ములాగ నీకు అణా ఎక్కువిస్తేమాత్రం మాకు ఒలికేదేమిటా! చెప్పవచ్చు! ఇంతకీ యీ పాడు వర్షం మూలాంచి యీ తిప్పలు

సూరికి ఏం జెప్పాలో తోచలేదు అవును తినకి ఒక అణా ఎక్కువిస్తే తన పొట్టనిండుతుంది కాని- ఎక్కిన ఆసామికి ఏం లాభం? తన పొట్ట సంగతి వాళ్లకెందుకు పట్టుతుంది! తినుమాడితే వారిశం! ఖర్చు పెట్టేడబ్బులు తన పొటి ఒక మానవుడు గంజినైనా త్రాగి బ్రతికడానికి ఉపయోగిస్తున్నాయా లేక కారు యజమానుల - కంట్రాక్టరుల అంతఃపురాలలో బరువుతో మూర్ఛే ధనలక్ష్మికి మరింత బరువు కల్పిస్తున్నాయా అనే సామాజిక ఆలోచన వారికెందుకుంటుంది? ఇంతకీ ఒకడి కష్టాల పంకతి ఇంకొకడికెందుకు! ఈ మహాప్రపంచంలో ఇన్ని కోట్ల మానవులున్నా ఎవరికి వారే నిస్సహాయులు!

అప్పుడే స్టేషనులోనికి వచ్చిన రైలు రయిమని కూసింది, గబుక్కున సూరి జట్టికి తెచ్చుకొని మహావేగంతో దౌడు తీశాడు స్టేషనుకి

సాయంకాలమయింది వర్షపు జోరు తగ్గింది తూముకాలువలు పెద్ద కిబ్బం చేస్తూ నీళ్ళు గ్రక్కుతున్నాయి కాలువలు కావుకావు మంటూ అకాశపథంలో గోలచేశాయి కార్లచప్పుడు, రిక్షాల గంటలు, సైకిల్ బెలుటు ఒక్కొక్కటిగా వినిపించాయి గోతుల్లోనిలిచి నీటిని చిందుకుంటూ చిన్నపిల్లలు సరదాగా వస్తున్నారు

ఇంక భయం లేదన్నట్లుగా ముసిసిపల్ దీపాలు కళ్లు తెరచి ప్రపంచాన్ని తిన్నగా చూపాయి. సూరి రిక్షా దీపంకూడా తనూ ఒక దీపమే నన్నట్లు మిలమిల లాడింది

బాగా ఆకలిగావుంది సూరికి ప్రొద్దుటనుంచి పరుగెత్తి పరుగెత్తి అలిసిపోయాడు అయితేనేం! ఈ రోజున ఆకలి వేస్తోంది ఎలాగ! అని ఆలోచించాల్సిన అవసరంలేదు జేబులో చిల్లు కానీల స్థానంలో పూర్ణచంద్రుడు లాంటి రూపాయలున్నాయి అయినా ఆ రోజు చాలా గొప్పదినం ఇంతకాలం వలిపి వలిపి తినవోటి ముందటి కూటిని పడగొట్టిన ఆ బస్సునియీనాడు జయించాడు ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చి పెట్టిన యంత్రం ఆ నాడు అంగలార్చింది పిచ్చి జానిలా పిధులుమ్మట ఖాళీగాతిరిగింది మూర్ఖుడ్ని తన జానిపగా చేసుకోవాలన్న యంత్రం చిత్తు" అయిపోయింది మానవ విజయానికి గర్వించగల రోజు అది ఇంతకన్న తనకేం కావాలి?

యజమాని ఇంగితాన్ని కనిపెట్టిన రిక్షా పెద్ద హోటలు ముందర ఆగింది ఆ నాడు ఖాళీక తన జన్మలో చూడని రుచులన్నీ చూసింది బ్రేవ్ మని తేనుస్తూ బయటకు వచ్చాడు

వేడిగా త్రాగిన కాఫీ బుర్రలోని వలలని కదలించింది రిక్షా చురుగ్గా ఇంటిమొగం పట్టింది

సందులోమళ్ళీ ఏటిదరికి వచ్చింది ఆ కడబడే బ్రిడ్జి జాటితే అవతలే సూరి "దివ్య భవనం"! ప్రవహించే యేరు సూరి మనస్సులో ఏ మూలో జాగివున్న మధుర స్మృతులని రేకెత్తించింది ఈ యేటి ఒడ్డునే తనూ-తెని గూటిలోని చిలక-హార్మోని ఏవేవో రహస్యాలు చెప్పుకు చేవారు ఏవేవో చిలిపి చేష్టలు చేసేవారు ఆ రోజులు ఎంత తియ్యగా ఉండేవి! ఏ ఆ రోజులు మళ్ళీ తిరిగి వస్తాయా హాంగేయీ యేరులా మళ్ళీ ఆ "చిన్నది' బు బుసలాడే వాట్లతో తనని కౌగలిస్తుందా!

ఆ అదిగో ఆ చిన్నదే అబ్బో మేఘాల్లో కూడా పరుగెడుతున్నావే! ఎప్పుడు నేర్చావ్ యీ పరుగులు! రంగురంగుల చీరలతో ఎంత బాగున్నావ్! నీకేం కావాలి చెప్పు అన్నీ తెస్తా ఇదుగో నా జేబు చూడు ఎలా గల గల మంటున్నాయో! అబ్బ అంత అలా పరుగెత్తకు అలసిపోతావ్ మనచిటికి ఏడి! అబ్బో! దంకలో దాచుకున్నావా! ఎంత జాగ్రత్తే! తండ్రుడ్ని చూపిస్తున్నావా!

దుఃఖభూయమైన బాహ్య ప్రపంచాన్ని విడచి మధురలోకాల్లో విహరిస్తున్నాడు సూరి నీలిమబ్బు దుప్పటిలో దొరలిపోతున్న చిన్నదాన్ని వెంబడిస్తున్నాడు అలసిఅలసి ఆగిపోయిన ప్రేయసిని మనసార కౌగలించుకొని ముద్దు పెట్టుకున్నాడు

బండి పిచ్చిదానిలా యజమానిని అనుకరించింది బ్రిడ్జి దాటింది పందు మళ్ళీ తిన్నగా నడిసెవుంటే స్థలం దగ్గర ఆగింది

కాళ్ళుకూడా బేసులుపడ్డట్టు ఆగిపోయాయి మధురలోకాలు భగ్నమై సూరిని మానవలోకానికి తోసాయి గడిసె పునాదులతోసహా కూలిపోయింది రణరంగంలోదొర్లే ఖండితి ముక్కల్లా ఇటుకలు చిందరవందరగా పడివున్నాయి ఇంతవరకూ బంధింపబడివున్న తాటాకులు స్వతంత్రమై గాలిలో ఎగిరి నీటలో తేలిపోయాయి పడిపోయిన తడకలిమాత్రం జటాయువులా స్వామిపాదాలు తాకుతూ కన్నీరు కార్చింది జరిగిన ఉదంతాన్ని తెలియజేస్తూ

పేడిపేడిగావున్న కరాలు ఒక్కసారిగ చల్లబడ్డాయి బుర్ర గిర్రున తిరుగ నారంభించింది అపరాధం చేసినట్లుగ కాళ్ళు గజగజ వణికాయి చల్లబడిన గుండెల్లో ఉండలేని వేడినిట్టూర్పులై నానికాపుటాలని దూసుకు వెళ్ళిపోయింది "పాడు వర్షం కొంప కూల్చింది" అని మాత్రం మూల్గింది హృదయం పగిలిన బాట లోతుల్లోంచి

విశ్రాంతి పొందిన మేఘాలు కొత్త బలంతో ఒక్కుమ్మడిగా దాడిచేసాయి పింజలు పింజలుగా వర్షధారలని కురిపించాయి చలిగాలికి రెపరెపలాడి వణకుతున్న గుడ్డిదీపం చీకటి ముసుగులో వెచ్చగా నిదురపోయింది

నవ్వాలో ఏం చెయ్యాలో తెలియని సూరి రిక్షా పట్టుకు అలాగే నిలబడ్డాడు—గాడాంధకార శూన్యంలో మరుగుపడిన భవిష్యత్తుని పిచ్చిగా ఊహిస్తూ

బ్రిటిష్ డెస్ట్రాయరుపై చైనా సైనికుల కాల్పులు

హాంకాంగ్, సెప్టెంబరు 25 బ్రిటిష్ 'ఫ్రిగేట్ మాంట్స్‌బే' డిస్ట్రాయర్' 'కస్‌టార్డ్' నౌకలకు న్నూ, లాఫెర్మీ ద్వీపంలో వున్న చైనా కమ్యూనిస్టుతీర నౌకలకున్నూ మధ్యనే సంఘర్షణ జరిగింది ఆనౌకలు, ఈ నౌకల ఒకరిమీదఒకరు కాల్పులు సాగించుకున్నాయి

ఈఘాటాలర్ నిమిషాలసేపు జరిగినట్లు నేడు బ్రిటిష్ నౌకాదళ ప్రధాన కార్యాలయంవారు ప్రకటించారు లాఫెర్మీద్వీపులు హాంకాంగ్‌కు ఈశాన్యంగా 35 మైళ్లమారంలోవున్నాయి

దీపావళి Jaga పండుగలకు

మీ కోట్లు, కురాయిలు, కుర్తులు, జుబ్బ కుర్తులు వగైరాలకు, మేము మంచిరకము బటన్ బత్తాయిలు అనేక ఆకర్షణీయమైన రంగుల్లో తోడుగా యివ్వగలము

టోకు వర్తకులు, డీలర్లు మాకు నేరుగా వ్రాయండి లేదా మా ఏజెంట్లను కలుసుకోండి

* ఇతర ప్రదేశాలనుండి వచ్చిన ఆర్డర్లను మేము వెంటనే అమరించెదము

JBI

JAGA BUTTON Industries Ltd.
COIMBATORE



Exide

ఎక్ సైడ్ బ్యాటరీలు

అవేహుమైన స్టార్టింగుకు చాలకాలం మనుటకు

కార్లకు, ట్రక్కులకు, బస్సులకు

తయారు ఇండియా, సంస్థానములకు మెయిన్ ఏజంట్లు.

జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
మద్రాసు 2

బ్రాంచీలు : బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.

ప్రశస్తమైన రాజపరిమళము

మైసూరు చందన తైలము ప్రపంచములో శ్రేష్ఠతకు ప్రమాణమని అంగీకరింపబడినది

మైసూరు ప్రభుత్వపు సీలు, లేబిల్ కలిగియున్న అసలు కంపెనియర్లకి మీరు పొందగలుగునట్లు తగు జాగ్రత్త వహించుడు

అనుమతి పొందిన ఏజంట్లద్వారాగాని, లేక ఫ్యాక్టరీ ద్వారాగాని మీ సప్లయిలకు ఆర్డర్లు యివ్వండి

గవర్నమెంటు సాండల్‌వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ,
మైసూరు

కోలినాస్

ప్రకృతియొక్క ఆకుపచ్చ క్లోరోఫిల్ గలది

మీ దంతధావనంలో యింతకు ముందెన్నడు లేని గొప్ప పురోగమనం!

మొక్కలను తాజాగా ఆకుపచ్చగా ఉంచు ప్రకృతి సిద్ధమైన క్లోరోఫిల్‌తో. నోటి దుర్వాసనను రోజంతా పోగొట్టు కొనుడు దంతక్షయమును చిగుళ్ల బాధను అపుకొనుడు!

నిస్సందేహంగా మీకింతకు పూర్వం మెన్నడు అభిందని అపూర్వమగు దంతరక్షణ యిదియే! క్లోరోఫిల్‌గల అద్భుతమగు క్రొత్త కోలినాస్ దంతక్షయమును రోగక్రిములను నాశనము చేయుటయేగాక నోటి దుర్గంధము ఒక రోజంతా లేకుండ చేయును ఇది మొక్కలకు నవనవగా తాజాగా ఉంచు ప్రకృతి సిద్ధ మైనరసాయనిక పదార్థమగు ఆకుపచ్చని క్లోరోఫిల్ వల్లనే క్లోరోఫిల్‌గల కోలినాస్ ఆరోగ్యమైనదనుటయేగాక పాడుపళ్లకూడా పాడి బ్రష్ మీద అరంగుళమే చాలు ఆకుపచ్చని అట్టపెట్టెలో అన్నిదుకాణాలలో దొరకును నేడే కొని దంతశాస్త్రంలోకెల్ల అపూర్వప్రయోగమునంతట్ల కలిగే లాభములను పొంద